www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

మంగళవారం

01 ఏప్రిల్ 2025

## విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003

### హైదరాబాద్–విజయవాడ హైవేలో

# టోల్ తగ్గింపు



తెలుగు రాష్ట్రాల మధ్య రాకపోకలు సాగించే వారికి నేషనల్ హైవేస్ అథారిటీ (ఎన్ హెచ్ ఏఐ) ఒక శుభవార్త తెలిపింది. హైదరాబాద్-విజయవాడ హైవేపై టోల్ ఛార్జీలను తగ్గించింది. చౌటుప్పల్ దగ్గరలోని పతంగి టోల్ ప్లాజా, కేతేపల్లి దగ్గరలోని కొర్లపహాడ్ టోల్ ప్లాజా, ఏపీలోని చిల్లకల్లు టోల్ ప్లాజా వద్ద టోల్ ఛార్జీలు తగ్గించారు. పతంగి టోల్ ప్లాజా వద్ద కార్లు, జీపులు, వ్యాన్‌లపై టోల్ ఛార్జీలు రూ.15 తగ్గించారు. రెండువైపులా కలిపి రూ.30 తగ్గుతుంది. తేలికపాటి వాణిజ్య వాహనాలకు ఒకవైపు రూ.25, రెండువైపులా రూ.40 తగ్గింది. బస్సులు, లారీలు మరియు ట్రక్కులకు ఒకవైపు రూ.50, రెండువైపులా రూ.75 తగ్గించారు.






### హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై

# టోల్ పెంపు

హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రయాణికులకు నిజంగా ఇది షాకింగ్ న్యూసే. ఓఆర్ఆర్‌పై టోల్ ఛార్జీలను పెంచారు. పెరిగిన టోల్ ఛార్జీలు ఏప్రిల్ 1 నుంచి అమలులోకి రానున్నాయి. కారు, జీపు, లైట్ వాహనాలకు కిలోమీటర్‌కు రూ.10 పైసలు చొప్పున పెంచారు. దాంతో ఈ ఛార్జీ ప్రస్తుతం రూ.2.34 నుంచి రూ.2.44కు పెరిగింది. ఇక మినీ బస్, ఎల్‌సీవీలకు కిలోమీటర్‌కు రూ.3.77 పైసల నుంచి రూ.3.94కు పెంచారు. డబుల్ యాక్సిల్ బస్సులకు కి.మీకు రూ.6.69 నుంచి రూ.7కు వరకు పెంచారు. ఓఆర్ఆర్‌పై ప్రయాణించే హెవీ వెహికల్స్‌కు కి.మీకు రూ.రూ.15.09 నుంచి రూ.15.78కి పెంచారు. ప్రస్తుతం ఓఆర్ఆర్‌పై ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా సంస్థ టోల్ ఛార్జీలు వసూలు చేస్తోంది. ఛార్జీల పెంపుతో వాహన దారులపై అదనపు భారం పడనుంది.

# భక్తిశ్రద్ధలతో రంజాన్



రంజాన్ సందర్భంగా రాష్ట్రమంతటా ముస్లింలు సోమవారం భక్తిశ్రద్ధలతో నమాజ్ చేశారు. నెల రోజుల ఉపవాస దీక్షలను పూర్తి చేసుకున్న వీరు ఈద్గాల వద్ద సామూహిక ప్రార్థనలు చేశారు. అనంతరం పిల్లలు, పెద్దలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు వెళ్లి ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు చెప్పారు. పలుచోట్ల వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంట్‌లో రద్దు చేయాలని కోరుతూ కొందరు నల్లబ్యాడ్జీలతో ప్రార్థనల్లో పాల్గొన్నారు.

# బల్దియా ఆల్ టైం రికార్డ్

## రూ.2,012.36 కోట్ల ఆస్తి పన్ను వసూలు




**కలంజ్యోతి, హైదరాబాద్ :**

బల్దియాకు ప్రధాన ఆదాయ వనరైన ఆస్తి పన్ను వసూళ్లలో జీహెచ్ఎంసీ ఆల్ టైం రికార్డు నమోదు చేసింది. ఎన్నడూ లేనంతగా రూ.2వేల కోట్ల మార్క్ దాటింది. 202425 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను లక్ష్యం రూ.1970.10కోట్లుగా నిర్దేశించగా అదనంగా రూ.42.26కోట్లు వసూలు చేశారు. మరో రూ.50కోట్ల వరకు రావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

**19.49లక్షల ప్రాపర్టీలు**

జీహెచ్ఎంసీ పరిధిలో 19.49 లక్షల ప్రాపర్టీలు ఉండగా వీటిలో రెసిడెన్సియల్ 16.35లక్షలు, నాన్ రెసిడెన్సియల్ 2.80లక్షలు, మిక్స్‌డ్ 34వేలు ఉన్నాయి. ఇప్పటి వరకు సుమారు 16లక్షల మంది రూ.2012.365కోట్లు చెల్లించినట్టు సమాచారం. అత్యధికంగా శేరిలింగంపల్లి, చందానగర్, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కూకట్‌పల్లి, ఎల్బీనగర్ ప్రాంతాల్లో ఆస్తి పన్ను వసూలవుతుందని అధికారులు చెబుతున్నారు. చార్మినార్ జోన్‌లోని ప్రాంతాల్లో అత్యల్పంగా వసూలవుతున్న విషయం తెలిసిందే.

**నేటి నుంచి ఎర్లీబర్డ్**

టార్గెట్‌ను మించి ఆస్తి పన్ను వసూలు చేసిన జీహెచ్ ఎంసీ మరో స్కీమ్ కు అవకాశం కల్పించింది. 202526 ఆర్థిక సంవత్సరానికి గాను నేటి నుంచి ఏప్రిల్ 30లోపు ఆస్తి పన్ను చెల్లిస్తే 5శాతం రాయితీ కల్పించనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం కోరింది.

**ఏసీ, జేసీలకు కమిషనర్ ప్రశంసలు**

జీహెచ్ఎంసీ రికార్డు స్థాయిలో ఆస్తిపన్ను వసూలు చేసినందుకు గాను అదనపు కమిషనర్ (రెవెన్యూ) అనురాగ్ జయంతి, జాయింట్ కమిషనర్ మహేశ్ కులకర్ణి బాగా కృషి చేశారని కమిషనర్ ఇలంబర్తి ప్రశంసించారు. వీరితో పాటు బిల్ కలెక్టర్లు, టాక్స్ ఇన్‌స్పెక్టర్లు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు కష్టపడి పనిచేయడంతోనే టార్గెట్ కంటే ఎక్కువగా ఆస్తిపన్ను వసూలైందని కమిషనర్ తెలిపారు.

## ఎస్ఆర్‌కేలో వార్షికోత్సవ వేడుకలు

### హాజరుకానున్న మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి





**కలంజ్యోతి, భీమదేవరపల్లి** : మండలంలోని ముల్కనూర్ ఎస్ ఆర్ కె పాఠశాలలో 15 వ, వార్షికోత్సవ వేడుకలు ఏప్రిల్ 2, బుధవారం రోజున నిర్వహిస్తున్నట్లు పాఠశాల చైర్మన్, కరస్పాండెంట్ కాశిరెడ్డి ఆదిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ముల్కనూర్ సహకార పరపతి సంఘం అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. విశిష్ట అతిథులుగా ట్రస్మా రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావు, ఏకెవిఆర్ జూనియర్ డిగ్రీ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ అలిగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, గౌరవ అతిథులుగా మండల విద్యాధికారి మారేపల్లి సునీతారాణి, ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ప్రత్యేక ఆహ్వానితులుగా సీనియర్ అకాడమిక్ అడ్వైజర్ లీడ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ అడెపు నిఖిల్, మోటివేషనల్ స్పీకర్ గాజుల సునీల్ కుమార్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాశిరెడ్డి ఆదిరెడ్డి మాట్లాడుతూ, పిల్లల ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.




## బెజ్జంకి డీఎస్పీ కళాశాల మంజూరుపై హర్షం

**కలంజ్యోతి, ఇల్లంతకుంట** : మండల కేంద్రంలో బొంపల్లి రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో మన ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానకొండూరు నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి ,మాజీ ఫ్యాక్స్ చైర్మన్ ఐ రెడ్డి మహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, డైరెక్టర్లు సురేందర్ రెడ్డి, వీరేశం, మచ్చ రాజేశం, తిరుపతి గౌడ్, అల్లెపు రజినీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి ఆనందరెడ్డి, అంతగిరి బాల పోచయ్య, ఎలుక అనిల్, రాజేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి , హనుమంత రెడ్డి మైనార్టీ అధ్యక్షులు ఎండి జమాల్, గూడ నరేందర్ రెడ్డి, బిగుళ్ల విజయ్, బంగారి ఆంజనేయులు, నవీన్ రెడ్డి,వెంకట్ రెడ్డి, నరసింహారెడ్డి,పర్శ ఐలయ్య మరియు సోషల్ మీడియా కోఆర్డినేటర్ బెజ్జంకి శ్రీను తదితరులు పాల్గొన్నారు.





## నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి రాజురెడ్డి శుభాకాంక్షలు

కలంజ్యోతి, నర్సాపూర్ : రంజాన్ పర్వదినం సందర్భంగా నర్సాపూర్ మున్సిపల్ పట్టణంలో అదేవిధంగా దౌల్తాబాద్ గ్రామంలో ముస్లిం సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజు రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పర్వదినం శాంతికి సేవాభావానికి ప్రత్యేకంగా నిలుస్తుందని వారు తెలిపారు మత సమరసంతో సమాజాభివృద్ధి సాధ్యమని అందరూ కలిసి మానవత్వంతో జీవించాలని సందేశాన్ని ఈ పవిత్ర పర్వదినం అని వారు తెలిపారు ఈ రంజాన్ వేడుకల్లో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తో పాటు అన్ని పార్టీల నాయకులు ముస్లిం సోదరులు మత పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా రంజాన్ వేడుకలు

**కలంజ్యోతి, జగిత్యాల:** రంజాన్ పండగను ముస్లింలు జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు.నూతన దుస్తులు ధరించి చిన్నా పెద్దా తేడా లేకుండా ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం గతించిన తమ కుటుంబస భ్యుల సమాధుల వద్దకు వెళ్లి నివాళులు అర్పించారు. జగిత్యాల జిల్లా కేం ద్రంలోని మంచినీళ్ల బావి సమీపంలో ఉన్న ఈద్గా వద్ద మౌలానా ముస్తా క్ అహ్మద్ ప్రార్ధనలు చేయించి రంజాన్ ప్రాముఖ్యత గురించి వివరించారు. రంజాన్పండుగ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్, తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ శుభాకాంక్షలు తెలిపారు.





# జగిత్యాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**కలంజ్యోతి, జగిత్యాల :** జగిత్యాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయ డమే తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణ మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో జగిత్యాల పట్టణానికి చెందిన 90 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 29 లక్షల చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ... జగిత్యాల అర్బన్ కేంద్రంలో డబల్ బెడ్ రూం ఇండ్ల కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రూ.35 కోట్లను మంజూరు చేసి మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. త్వరలోనే 5 వేల ఇండ్లు దాదాపు 20 వేల మంది ప్రజలు నూకపల్లి ఇందిరమ్మ కాలానికి వెళ్లనున్నారని, నూకపల్లి ఇందిరమ్మ కాలని జగిత్యాల పట్టణంలో కలపడం కోసం క్యాబినెట్ ఆమోదం, అసెంబ్లీ ఆమోదం, గవర్నర్ ఆమోదం కూడా జరిగిందన్నారు. జగిత్యాల పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం 350 కోట్ల అంచనాతో అధికారుల ప్రక్రియ దాదాపు పూర్తి అయిందని, వచ్చే నెల 4న ఉన్నత అధికారులతో డిల్లీ లో సమావేశం ఉందని తాను ప్రత్యక్షంగా హాజరు అవుతున్నన్నారు. జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి తో కలిసి పనిచేసి నిరంతరం కృషి చేస్తామన్నారు. జిల్లా కేంద్రంలో క్రిటికల్ కేర్ యూనిట్ సైతం త్వరలోనే ప్రారంభం కానుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హయం లో అభివృద్ధి సంక్షేమం రెండు ప్రధాన అంశాలు ఉచిత విద్యుత్,500 గ్యాస్ సరఫరా,సన్న బియ్యం,ఇందిరా క్రాంతి భవనం,రుణాలు,రాజీవ్ యువ వికాసం,ఇందిరమ్మ ఇళ్లు,ఉపాధి ఇలా అనేక కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నామని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్,గోలి శ్రీనివాస్,క్యాదాసు నాగయ్య,బాలే శంకర్, తాజా మాజీకౌన్సిలర్ లు,కో ఆప్షన్ సభ్యులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నిజాంపేట్‌లో వేడుకలు

**కలంజ్యోతి కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ రంజాన్ పండుగ సందర్భంగా నిజాంపేట్ ఈద్గా వేడుకలలో చైర్మన్ సయ్యద్ సలీమ్, అధ్యక్షులు ఖాన్, ఉపాధ్యక్షులు ఎండీ అంజద్ గార్ల ఆహ్వానం మేరకు ప్రత్యక పార్ధనలో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.






# నిర్మల్ లో రంజాన్ వేడుకలు

**కలంజ్యోతి, నిర్మల్ :** ముస్లింల పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా పర్వదినాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక ఈద్గా వద్ద సామూహిక ప్రార్ధనలు చేశారు. అలాగే పలు మసీదుల్లో కూడా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నిర్మల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, ఎర్రవోతు రాజేందర్, కొట్టె శేఖర్, నల్లూరి పోశెట్టి ,అయ్యన్నగారి పోశెట్టి, భూరాజ్, కొండ శ్రీనివాస్, నరేందర్, చిరంజీవి, రాము, సతీష్‌రావు ఉన్నారు.

# మల్యాలలో రంజాన్ వేడుకలు

**కలంజ్యోతి, మల్యాల :** రంజాన్ పర్వదినం సందర్భంగా మండలంలోని రామన్నపేట లోని ముస్లింలు నెల రోజుల పాటు నుండి ఉపవాసాలు ఉండి ఈద్గాల వద్దకు, మజీద్ ల వద్దకు అధిక సంఖ్యలో చేరికొని ముస్లింలు ప్రత్యేక ప్రార్ధన లు నిర్వహించారు.ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మహమ్మద్ అలీమొద్దీన్ , వలి మహ్మమద్ , అజార్ , రహీమ్, రజాక్, రఫీ, అజీజ్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు. మల్యాల కేంద్రంలో రంజాన్ పండగ పురస్కరించుకొని ముస్లిమ్ సోదరులు ఈద్గా వద్దకు చేరుకొని ప్రార్ధనలు చేశారు. ఆయా కార్యక్రమంలో మజీద్ అధ్యక్షులు బాబూఖాన్, తస్లీమ్, ఉస్సేన్, సాజీద్, మున్ను, కరీం , అక్తర్ , షబ్బీర్ , సల్మాన్ , షరీఫ్ , చంద్ పాషా, జాఫర్ సార్ పాల్గొన్నారు.



Cinema కలంజ్యోతి
మంగళవారం 01.04.2025

# పెళ్లి తర్వాత మరింత హాట్‌గా!

టాలీవుడ్ ఇండస్ట్రీలో ఎంతోమంది ఉన్నప్పటికీ.. మహానటి కీర్తి సురేష్ కు క్రేజ్ అంతా ఇంతా కాదు. టాలీవుడ్ ఇండస్ట్రీలో అతి తక్కువ కాలంలోనే పాపులర్ అయింది హీరోయిన్ కీర్తి సురేష్. అయితే అలాంటి హీరోయిన్ కీర్తి సురేష్ కు సంబంధించిన హాట్ ఫొటోలు ఇప్పుడు వైరల్ గా మారాయి. పెళ్లి తర్వాత.. మరింత ఘాటుగా రెడీ అయింది హీరోయిన్ కీర్తి సురేష్. బ్లాక్ సారీలో.. తన అందాలు మొత్తం బయటపెట్టింది కీర్తి. నడుము.. వంకలు తిప్పుతూ.. కుర్ర కారును తన మలుచుకునేలా.. బోల్డ్ అందాలు బయట పెట్టింది. ఈ ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. కీర్తి హాట్ ఫొటోలను చూసిన నెటిజన్స్ రకరకాలుగా కామెంట్స్ చేస్తున్నారు. పెళ్లయ్యాక రెచ్చిపోయే అందాలు చూపిస్తోందని కీర్తి సురేష్ పై ఘాటుగా స్పందిస్తున్నారు. ఆమె భర్త ఫుల్ పర్మిషన్ ఇచ్చినట్లు ఉన్నాడు. అందుకే అందాలు ఆరబోస్తోందని చెబుతున్నారు. ఇది ఇలా ఉండగా... మహానటి సినిమాతో ఓవర్ నైట్ స్టార్ అయింది హీరోయిన్ కీర్తి సురేష్. ఈ సినిమా తర్వాత టాలీవుడ్ ఇండస్ట్రీలోనే టాప్ మోస్ట్ హీరోయిన్ గా మారింది. ఇక టాలీవుడ్ ఇండస్ట్రీ లో దసరా సినిమాతో బంపర్ హిట్ కొట్టిన తర్వాత.. బాలీవుడ్ వెళ్ళిపోయింది. ఇప్పుడు బాలీవుడ్ లో వరుసగా సినిమాలు చేస్తోంది కీర్తి సురేష్.

